ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.08.2024 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. టి-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేస్-3గా మారుస్తూ రూపొందించిన డి.పి.ఆర్ ను ఆమోదించాలని ఢిల్లీ పర్యటనలో వున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకి విజ్ఞప్తి చేశారు.
2. రాష్ట్రంలో వివిధ శాఖలు సాధించిన ప్రగతి పట్ల గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించారు.
3. గత ప్రభుత్వంలో రైతు రుణ మాఫీ సక్రమంగా జరగలేదని, దేశంలో ఎక్కడ లేని విధంగా తమ ప్రభుత్వం రుణ మాఫీ చేసిందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
4. రైతు రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు.

యాడ్ సి.ఎమ్

కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమై, టీ-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. టీ – ఫైబర్ ద్వారా అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు అనుసంధానం, 65 వేల ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు 300 రూపాయలకే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించడం లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. టీ-ఫైబర్ కు 1779 కోట్ల రూపాయల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని కేంద్ర మంత్రి సింధియాను కోరారు.

పి.ఎన్.

CM

కాగా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పలు అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళ్ళారు. మంత్రివర్గ విస్తరణ, కొత్త పి.సి.సి అధ్యక్షుని నియామకం, పలు నామినేటెడ్ పదవుల నియామకాలు మొదలైన అంశాలపై పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధి, కె.సి.వేణుగోపాల్ లతో చర్చించే అవకాశం వుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల పర్యవేక్షకురాలు దీపా దాస్ మున్షి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఈ చర్చల్లో పాల్గొనవచ్చు.

PN

GOVERNOR

అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే శాఖల సీనియర్ అధికారులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈరోజు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పటిష్టంగా అమలు జరపాలని కోరారు. వివిధ శాఖలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, గిరిజన సంక్షేమం, పర్యాటక సాంస్కృతిక, ఆర్థిక ప్రణాళిక తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఆయా శాఖలు సాధించిన ప్రగతి పట్ల గవర్నర్ అభినందించారు. ఆకాంక్షిత గ్రామ పంచాయితీలను గుర్తించి, వాటిని అన్ని విధాలుగా స్వయం సమృద్ధంగా, ఆదర్శవంతంగా అభివృద్ధి పరచాలని జిష్ణు దేవ్ వర్మ కోరారు.

PN

పొంగులేటి

గత ప్రభుత్వంలో రైతు రుణ మాఫీ సక్రమంగా జరగలేదని, 7 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులున్నా, దేశంలో ఎక్కడ లేని విధంగా తమ ప్రభుత్వం రుణ మాఫీ చేసిందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ రోజు గాంధి భవన్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ధనిక రాష్ట్రమని కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని, తమ ప్రభుత్వం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకొని ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు 2 లక్షల లోపు రుణలు మాఫీ చేసిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని పొంగులేటి తెలిపారు.

పిటిసి హైదరాబాద్

KTR

సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిన్న ధర్నా చేస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులపై దాడిని గురించి ఆ పార్టీ ప్రతినిధి వర్గం డి.జి.పి డాక్టర్ జితేందర్ కు ఫిర్యాదు చేసింది. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ నాయకులపై సుమారు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారని బి.ఆర్.ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు కె.టి.రామారావు డి.జి.పికి అందజేసిన వినతిపత్రంలో తెలిపారు. ఇద్దరు మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడి గురించి బి.ఆర్.ఎస్ నాయకులు డి.జి.పికి ఫిర్యాదు చేశారు. దాడి జరుగుతుండగా, ప్రేక్షక పాత్ర వహించిన పోలీసులపై కూడా చర్య తీసుకోవాలని కోరారు.

PN

ATTACK

పూర్వపు మహబూబ్ నగర్ జిల్లాలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డి పల్లెలో నిన్న ఇద్దరు మహిళా జర్నలిస్ట్ లపై జరిగిన దాడిపై రాష్ట్ర మహిళా కమిషన్ - నాగర్ కర్నూల్ పోలీసుల నుంచి నివేదిక కోరింది. ఈ ఘటనను పరిగణనలోకి తీసుకున్న కమిషన్ అధ్యక్షురాలు శారద నేరెళ్ళ – నిష్పాక్షిక, శీఘ్ర దర్యాప్తు జరపాలని ఎస్.పి.ని కోరినట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఆవుల సరిత, విజయారెడ్డి అనే ఇద్దరు జర్నలిస్టులు మహిళా కమిషన్ అధ్యక్షురాలిని కమిషన్ కార్యాలయంలో కలుసుకొని ఫిర్యాదు చేశారు. దోషులపై చర్య తీసుకుంటామని కమిషన్ అధ్యక్షురాలు వారికి హామీ ఇచ్చారు.

X

DOCTORS

కోల్ కత్తాలోని ఆర్.జి.కర్ ఆసుపత్రి వైద్యురాలి పట్ల జరిగిన అమానుష చర్యకు నిరసనగా వైద్య సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు వివిధ రాష్ట్రాల్లో తగ్గినా, తెలంగాణాలో మాత్రం

వైద్యులు ఈరోజు పదో రోజు కూడా కొనసాగించారు. తమకు భద్రతా, రక్షణ తగిన రీతిలో కల్పించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలంగాణ జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కొమ్ము రాహుల్ చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో తమ భద్రతకు, రక్షణకు చర్యలు తీసుకుంటామని రాత పూర్వకంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

PN

కోదండ రాం

రైతులను కొందరు అనవసరంగా రెచ్చగొట్టి ధర్నాలు చేయిస్తున్నారని తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రభుత్వానికి భారీగా అప్పులు మిగిల్చిపోయిందని విమర్శించారు. రుణమాఫీ చాలామందికి అయిందని... కొన్ని సాంకేతిక ఇబ్బందులతో కొందరికి కాలేదని ఆయన తెలిపారు.

పిటిసి హైదరాబాద్

నిర్మల్

దేవుళ్ళపై ప్రమాణాలు చేసి రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈరోజు నిర్మల్ లో రైతు రుణమాఫీ పై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి రుణమాఫీ అమలు చేయాలని, లేనిపక్షంలో హైదరాబాదులో ధర్నా

చౌకు వద్ద నిరాహారదీక్ష చేస్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పిటిసి నిర్మల్

WEATHER

రాగల 24 గంటల్లో తెలంగాణాలోని నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురవవచ్చు. అదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కామారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట్ జిల్లాల్లో రేపు కూడా వర్షం కురిసే అవకాశం వుందని వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే రెండు రోజులు తెలంగాణాలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురవవచ్చునని తెలిపింది. గత 24 గంటల్లో మహబూబ్ నగర్ జిల్లాలో పలు చోట్ల భారీ వర్షం కురిసింది.

PN

HARISH RAO

వ్యవసాయానికి, పాల ఉత్పత్తికి అత్యంత ప్రధానమైన పశు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ సిద్ధిపేట శాసనసభ్యుడు హరీష్ రావు విమర్శించారు. మూగ జీవులైన ఆవులు, గేదెలు, గొర్రె, మేకల పట్ల ఆదరణ కరువైందని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పరిధిలో వున్న పశు సంవర్ధక శాఖ పశు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, గత తొమ్మిది నెలలుగా ప్రభుత్వ పశువుల ఆసుపత్రులలో నొప్పి నివారణ మందులు, విటమిన్లు, యాంటిబయాటిక్స్ వంటి ముఖ్యమైన మందులకు తీవ్ర కొరత నెలకొందని హరీష్ రావు అన్నారు. SHANKAR

కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో అలసత్వం ప్రదర్శించకుండా పంట రుణాల రెన్యువల్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో ఈరోజు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు ఎస్బిఐతో పాటు ఇతర బ్యాంకులలో పంట రుణాల రిషెడ్యూల్ చాలా తక్కువగా ఉందని, వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో పంట రుణాల రీషెడ్యూల్ చేయాలని సూచించారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

GUIDELINES

పాఠశాల భద్రతా, రక్షణ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్ర విద్యాశాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. కేంద్ర విద్యా శాఖలోని పాఠశాల విద్యా విభాగం – పోస్కో నిబంధనలకు అనుగుణంగా ఈ మార్గదర్శకాలను రూపొందించింది.

NSD

పెద్దపల్లి

ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. నూతన ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు & సంస్కృతి, సైన్స్ & టెక్నాలజీ మొదలైన రంగాల్లో ప్రతిభ చూపిన బాలబాలికలు ఈ నెల 31వ తేదీ లోపు ఆన్ లైన్ ద్వారా http://awards.gov.in వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. (పిటిసి పెద్దపల్లి)

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Nirmal, Nizamabad, Rangareddy, Vikarabad, Sangareddy, Medak, and Kamareddy districts of Telangana during the next 24 hours. Meteorological Centre said in its daily weather report today that the same situation is likely to prevail in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagital, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Wanaparthy, Narayanpet districts tomorrow also. Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in most of the districts of Telangana during the next 48 hours. Southwest monsoon has been normal over Telangana. Heavy rainfall occurred at isolated places in Mahabubnagar district during the last 24 hours, the report added. PN 11

**CM:** Chief Minister Revanth Reddy has left for Delhi to engage in discussions with the Congress High Command on various issues pertaining to party. The visit is expected to be pivotal in finalising the cabinet expansion. In addition, other crucial matters, including the appointment of a new Pradesh Congress Committee (PCC) chief and the distribution of key party posts, are also on the agenda, according to party sources. The Chief Minister will meet with senior Congress leaders, including Mallikarjun Kharge, Rahul Gandhi, and KC Venugopal, to address these issues. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka, Telangana affairs in-charge Deepa Das Munshi, and Minister Uttam Kumar Reddy will also participate in meetings. A key point of discussion will be the appointment of a new PCC chief, a decision that has been pending for some time. PN 11

**SHABBIR:** Advisor to State government on SC, ST, BC, and Minorities, Mohammed Ali Shabbir is scheduled to hold a meeting tomorrow with the presidents of minority institutions and officials to discuss the implementation of minority welfare schemes and budget allocation. The meeting aims to evaluate the promises made in the Congress party’s Minorities Declaration before the recent

assembly elections. Special Chief Secretary of Minority Welfare, Tafsir Iqbal has highlighted that the meeting will focus on reviewing the implementation of the election promises. This year, State government has allocated 3,000 crore rupees in the budget for minority welfare. PN 9

**GUIDELINES:** The Union Education Ministry has directed all States and Union Territories to implement Guidelines on School Safety and Security-2021. The guidelines were developed by the Ministry's Department of School Education and Literacy in alignment with POCSO guidelines. They contain provisions for fixing the accountability of school management regarding the safety and security of children studying in Government, Government-aided, and Private Schools. NSD6

**SPACE DAY**: President Droupadi Murmu has said that Indian Space Research Organisation ISRO has made important contributions not only to the space sector but also to the socio-economic development of the country. She said this while addressing maiden National Space Day programme in New Delhi today. The President said sectors like health, transportation, environment, energy, security, IT and many other are being benefitted due to growth in space sector. The President said, space exploration has increased the capabilities of human beings, transformed the imagination into reality and revealed the secrets of the universe. She said, it was a glorious moment for all the Indians when ISRO's Chandrayaan landed on the moon. ISRO chairman S Somanath said this year the National Space Day is being celebrated all across the length and breadth of this country. On the occasion, President Murmu presented prizes to the winners of ISRO's Robotics challenge and Bharatiya Antariksh Hackathon. NSD 13

**ATTACK**:State Commission for Women sought a report from Nagarkurnool police on the attack of two women journalists at Kondareddypalli, native village of Chief Minister Revanth Reddy in erstwhile Mahabubnagar district yesterday.The Telangana State Commission for Women took cognizance of the crime and

Chairperson Sharada Nerella posted on X that the commission wrote to Nagarkurnool SP to ensure fair and speedy investigation in the matter. A detailed action taken report must be appraised to the Commission at the earliest." the post said. Earlier in the day, the two journalists — Avula Sarita and Vijaya Reddy — met Women's Commission Chairperson at her office and lodged a complaint. During the meeting, Nerella assured them of taking action against the culprits. X 10

**HARISH RAO:** Former Minister and Siddipet BRS MLA Harish Rao criticized the State government for neglecting the welfare of livestock crucial to agriculture and dairy production. In a letter addressed to the Chief Minister the copy of which was released to the media at a press conference today, Rao expressed his concern over the lack of attention to the needs of mute animals such as cows, buffaloes, sheep, and goats. He questioned why Animal Husbandry Department, which fell under Chief Minister's purview, failed to address the urgent needs of livestock. He pointed out that for the past nine months, government veterinary hospitals have been facing a severe shortage of essential medicines, including painkillers, vitamins, and antibiotics. He urged the government to take immediate action to protect welfare of mute animals and workers dependent on the sector.SHANKAR 11

**DOCTORS:** Despite several associations of doctors across various States calling off their strike - in response to brutal rape and murder of a trainee doctor at RG Kar hospital in Kolkata doctors in Telangana continued their protest today too, the tenth day of protest. T- Junior Doctors Association president Dr. Kommu Rahul said they will continue with strike until their concerns regarding safety and security are adequately addressed. He said in line with directives from Supreme Court, the association is demanding a written assurance from State government on basic safety and security issues across medical colleges and hospitals in Telangana. PN8

**GOVERNOR:** Jishnu Dev Varma held discussions with senior officials from various departments that centred on development activities and the effective utilisation of centrally sponsored schemes. Every department presented PowerPoint presentations detailing their activities and progress. The departments included Municipal Administration & Urban Development; Panchayat Raj & Rural Development; Health, Medical & Family Welfare; Tribal Welfare; Tourism & Culture; and Finance & Planning. The discussions centered on developmental activities and effective utilization of centrally sponsored schemes. Each department presented PowerPoint presentations detailing their activities and progress. Speaking on the occasion, the Governor Jishnu Dev Varma praised progress made by the departments. He advised identifying and developing aspirational Gram Panchayats, which would serve as model Gram Panchayats, becoming self-sufficient in all aspects. PN 12

**KTR:** A delegation of BRS party leaders met DGP Jitendar at his office in Hyderabad today and lodged compliant against attack on BRS leaders at Tirumalgiri in Suryapet district yesterday while they were participating in a protest. In a Memorandum submitted to DGP the BRS delegation lead by its working President K Taraka Rama Rao said that about 50 Congress activists allegedly attacked his party leaders when they were protesting peacefully. The BRS leader also compliant to the DGP on the attack of two women journalist alleged by Congress activists. Taraka Rama Rao said police were mute spectators during the attack and demanded DGP to take action against police men. PN

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy leaves for Delhi to engage in discussions with the Congress High Command on various issues pertaining to party.
2. Governor Jishnu Dev Varma praised progress made by the various departments in the State .

3. President Droupadi Murmu says Indian Space Research Organisation ISRO made important contributions not only to the space sector but also to the socio-economic development of the country.

4. Doctors in Telangana continues their protest today too, the tenth day of protest until their concerns regarding safety and security are adequately addressed

**ORDER-**CM – GOVERNOR – SPACE DAY – SHABBIR – KTR

**BREAK**HARISH RAO – ATTACK – GUIDELINES – DOCTOR – WEATHER - OTHER ITEMS IF ANY….

**T-FIBER:** Chief Minister Revanth Reddy along with Deputy Chief Minister Bhatti Vikramarka today urged Union Telecom and Communication Minister Jyothiraditya Scindia to give consent to the DPR of T-Fiber project to convert to BharatNet Phase 3 project in the State. The T-Fiber project will link all Gram panchayats and Mandals in the State and also will provide G2G, G2C services to 65000 government organisations. The T-Fiber also provides network, cable tv, E-education services to 63 lakh homes in village and 30 lakh homes in towns for 300 rupees only. The Chief Minister also requested Union Minister to provide interest free loan of 1779 crore rupees to the T-Fiber project PN 9